

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 202 | కర్నూలు | శుక్రవారం ఆగస్టు 22 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

### అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక
### ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత



అమరావతి,ఆగస్ట్21(శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీ-ల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

### రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



న్యూఢిల్లీ,ఆగస్ట్21(శ్రీచక్ర) :భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ -ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# భారత్‌లో పెట్టుబడులు పెట్టండి : విదేశాంగ మంత్రి జైశంకర్



న్యూఢిల్లీ, ఆగస్టు21(శ్రీచక్ర) : భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. ⌜ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు.

# ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం


### దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స



రాజమండ్రి,ఆగస్ట్21(శ్రీచక్ర) :ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

# పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన

### ఏపీఎం టెర్మినల్స్ సంస్థతోప్రభుత్వం ఒప్పందం



అమరావతి,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక -టె-ర్మినల్స్ ఏర్పాటు-, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం -టె-ర్మినల్స్ సంస్థ ఏర్పాటు- చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

# ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

### నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



న్యూఢిల్లీ,ఆగస్ట్21:(శ్రీచక్ర) విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్‌డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్‌డీఏ కూటమికి స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది.ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్‌డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూడదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్‌డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది.

# యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు

### ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ,ఆగస్ట21((శ్రీచక్ర) : యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మిశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు- నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేయాలన్నారు.

# సంపాదకీయం

## బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ది లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాలకు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖాజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను అనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి.

## మహిళలకు ఉచిత బస్సుతో ఆనందోత్సవాలు, స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సును ప్రారంభించి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే బివి,







ఎమ్మిగనూరు, ఆగస్టు, 21( శ్రీ చక్ర):-కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ మరోపక్క మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు.ఆడబిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబు మరింత అద్భుతమైన పాలన అందిస్తారని ఎమ్మెల్యే బీవీ. జై నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.మాజీ సీఎం జగన్ పిల్లి శాపాలు పెడుతున్నారని, సీఎం చంద్రబాబు వయసు గురించి మాట్లాడడం పై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో కలిసి ర్యాలీ చేపట్టారు. తేరు బజారు వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలను బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళలను ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతున్నామని తెలిపారు.ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసిపి ప్రతి పనికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 4 వేలు, 6 వేలు,పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వెరిఫికేషన్ లో అర్హత ఉన్న పెన్షన్లను మళ్లీ తిరిగి తీసుకుంటామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని, కొత్తవారికి పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. తల్లికి వందనం రానివారికి మళ్లీ వచ్చే విధంగా చేస్తామని, ప్రతి ఇంటికి తాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సూపరిపాలనతో ప్రతి వర్గం సంతోషంగా ఉందని, ఇది జీర్ణించుకోలేని వైసీపీ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే, కార్యక్రమాలను చేస్తుందని తెలిపారు. అటువంటి మభ్యపెట్టే కార్యక్రమాలను ప్రజలు ఎవరూ కూడా వైసీపీ చెప్పే మాయ మాటలు నమ్మవద్దని తెలిపారు. అనంతరం పీఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అలాగే వయసు పైబడిన మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు తదితరుల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్మిత రగ్బీ లీగ్ పోటీలను ప్రారంభించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్






కర్నూలు స్పోర్ట్స్, ఆగష్టు 21 (శ్రీచక్ర) :నగర శివారులోని ఆదర్శ విద్యా మందిర్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన అస్మిత రగ్బీ లీగ్ పోటీలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలకు తమ పాఠశాల క్రీడా మైదానాన్ని కేటాయించిన ఆదర్శ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్ ను అభినందించారు. జిల్లాకు నూతనంగా పరిచయమైన రగ్బీ క్రీడలో క్రీడాకారులు క్రమశిక్షణ, అంకితభావంతో సాధన చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. నూతన క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం వల్ల ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన చెప్పారు. నూతనంగా వచ్చిన క్రీడల్లో సహజంగానే పోటీ తక్కువగా ఉంటుందని, దీనివల్ల క్రీడాకారులు తమ ప్రతిభను చాటేందుకు అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నూతన క్రీడ అయిన రగ్బీ రానున్న రోజుల్లో మరింత ప్రాచుర్యం పొంది పోటీ అధికమయ్యే అవకాశం ఉందని టీజీ చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సాధన చేస్తున్న క్రీడాకారులు మరింత ఏకాగ్రతతో సాధన చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. క్రీడల్లో సాధన చేయడం వల్ల మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందని, దీనివల్ల ఐక్యూ పెరగడంతో పాటు చదువులోనూ రాణించగలరని ఆయన తెలిపారు. ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ కర్నూలులో క్రీడలను ప్రోత్సహించడంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. వారి సహకారం వల్లే రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కర్నూల్ నగరంలో క్రీడలు అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఆదర్శ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్, రగ్బీ క్రీడా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, శాయి కోచ్ కాశి రావు, చిన్న సుంకన్న తో పాటు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గంజిహాళ్లి సర్పంచ్ తోలు లింగమ్మ మృతి,



ఎమ్మిగనూరు, ఆగస్టు, 21 (శ్రీ చక్ర):-గోనెగండ్ల మండల పరిధిలోని గంజి హాళ్లి గ్రామ సర్పంచ్ తోలు లింగమ్మ (72) సంవత్సరాలు రోడ్డు ప్రమా దంలో అక్కడికక్కడే మృతి చెందారు. బంధువుల పెళ్లి నుంచి సొంత గ్రామానికి తిరిగి వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో ఎమ్మిగనూరు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె తుది శ్వాస విడిచారు.గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌గా గెలిచిన ఆమె,తనపదవీకాలంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి, గ్రామంలోని సిసి. రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలను పరిష్కరించి గ్రామంలోని ప్రజలమన్నన లను పొందారు. గ్రామంలోని ప్రజలకు సేవా భావంతో పనిచేసిన లింగమ్మ మృతి పట్ల గ్రామ ప్రజలు తీవ్ర విషాదం వ్యక్తంచేస్తున్నారు.గ్రామంలోనిమంచిమనసున్నవ్యక్తిని కోల్పోయామని ప్రజలు, మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు నగదు అందజేత




పెద్దకడబూరు, ఆగస్టు 21, ( శ్రీ చక్ర ) : స్వాతంత్ర్య సమరయోధులు కీ. శే. వెంకట్ రెడ్డి 115వ జయంతిని పురస్కరించుకొని ఆయన మనవడైన వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నగదు అందజేశారు. 2024 - 2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన కృష్ణ, నాగరాజు, శివాజీ రెడ్డి అనే విద్యార్థులకు రు. 5016,రు. 3016, రు. 2016ల నగదును, ప్రశంసా పత్రాలను మనవడైన వెంకటరెడ్డి పాఠశాల సిబ్బంది సమక్షంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కీ.శే.వెంకట్ రెడ్డి స్మారకార్థం ఈ నగదును విద్యార్థులకు ప్రతి ఏటా అందజేయడం జరుగుతుందన్నారు. అప్పట్లోనే జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాల అభివృద్ధికి ఆయన కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు విద్య,ఆరోగ్యం, ధ్యానం, నైతిక విలువలు గూర్చి వైద్య అధికారిని రాజేశ్వరి, పాఠశాల సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీమఠంలో అష్టోత్తర పారాయణం -మూల బృందావనానికి విశేష పూజలు








మంత్రాలయం,ఆగస్టు21, (శ్రీ చక్ర): ప్రసిద్ధపుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో పుష్కర యోగ శుభ సందర్భంగా స్తోత్ర అష్టోత్తర పారాయణం మహోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించారు. గురువారం అష్టోత్తర పారాయణం ను పురస్కరించుకుని శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావన్నానికి విశేష పంచామృతాభిషేకంతో పూజలు చేశారు. అనంతరం ఉంజాల సేవా మంటపంలో రాఘవేంద్రస్వామి విగ్రహాన్ని ఊయల ఉంచి పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. తదనంతరం అష్టోత్తర పారాయణం గురించి భక్తులకు చదివి వినిపించారు.ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు ఫల మంత్రాక్షితలు ఇచ్చి , ముద్రధారణ చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి,ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్,కుర్ది జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి-సిఐ రామాంజులు



మంత్రాలయం , ఆగస్టు 21,(శ్రీచక్ర) : వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని మంత్రాలయం సిఐ రామానుజులు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ల ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం మండల పరిధి లోని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకునే మంటపం నిర్వాహకులు ప్రతి ఒక్కరూ కూడా ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో ముందస్తు అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. మండపాల్లో భక్తి పాటలు మాత్రమేపెట్టాలన్నారు. రహదారులకు అడ్డం లేకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వినాయక మండపం చుట్టూ ఎలక్ట్రికల్ వైర్లు లేకుండా చూసుకోవాలి . వినాయక మండపం దగ్గర .రాత్రి సమయంలో తప్పకుండా ఇద్దరు లేదా ముగ్గురు ఉండాలన్నారు. వినాయక మండపము వద్ద ఎలాంటి డాన్సులు, డీజేలకు అనుమతి లేదన్నారు. పై నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని , లేని పక్షంలో నిర్వాహకు లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతులకు యూరియా అందజేసిన ..తహసీల్దార్ రమాదేవి

మంత్రాలయం , ఆగస్టు 21, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగూరు , వగరూర్ గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రంలో వ్యవసాయాధికారి తిరుమల రెడ్డి అధ్వర్యంలో రైతులకు యూరియా ఎరువులను మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక్కొక్క గ్రామానికి 12.60 మెట్రిక్ టన్నుల (280సంచుల) యూరియా రావడం జరిగిందన్నారు. ఒక్కొక్క రైతు 2 బస్తాలు ప్రకారం రెండు గ్రామాల కలిపి 280 మంది రైతులకు యూరియా ఎరువులు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం వగరూర్ గ్రామం సమీపంలో ఉన్న గురురాఘవేంద్ర ప్రాజెక్టు చెరువు ను తహశీల్దార్ రమాదేవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది శేఖర్ , మాదన్న , వీఆర్ఏ అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త మురళీధర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు





కర్నూలు, ఆగస్టు 21 (శ్రీచక్ర): కర్నూలు నగర శివారులోని స్థానిక కృతుంగా హోటల్‌లో ప్రముఖ స్టీల్ వ్యాపారి వై. మురళీధర్ రెడ్డి పుట్టిన రోజువేడుకలు గురువారం మిత్రులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మురళీధర్ రెడ్డికి మిత్రులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎస్ లైఫ్ స్టీల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మురళీధర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో మిత్ర బృందం శ్రీచక్ర మీడియాగ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కె. హరినాథరెడ్డి, గ్రానైట్ ఫ్యాక్టరీ యజమాని నాగేశ్వర్ రెడ్డి, యుకాన్ ప్లాజా షాపింగ్ మాల్ యజమాని అమన్ ఖాన్, అల్లూరు గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుబ్బా రెడ్డి, ముఖరాం, ఫరాన్, సూరి, తదితరులు ఉన్నారు.

## పతాకస్థాయికి చేరిన కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగ

**పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



పాణ్యం, ఆగస్టు 21(శ్రీచక్ర): నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాణ్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగ పతాకస్థాయికి చేరిందన్నారు. సోషల్ మీడియా వాళ్ల పై కేసులు పెట్టి వేదిస్తున్నాని చెప్పారు. మంత్రులు,ఎమ్మెల్యేలు అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. అవినీతి పరులను సిఎం చంద్రబాబు నియంత్రించలేని పరిస్థితి ఏర్పడింది అంటున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులను కారులో తిప్పుతూ దాడి చెయ్యడం, విధినిర్వహణ లో ఉన్న అధికారుల మీద ఇలా దాడి చేయడం ఏంటి అని ప్రశ్నించారు. రౌడీషీటర్ శ్రీకాంత్ కి పెరోల్ కోసం టిడిపి ఎమ్మెల్యేలు, మంత్రి లెటర్లు ఇవ్వడం వెనుక అసలు రహస్యం చెప్పాలన్నారు. టీచర్లకు జగన్ చేసిన అన్యాయం ఎంటో చంద్రబాబు చేసిన న్యాయం ఎంటో చెప్పాలన్నారు.

## పెద్దకడబూరు మండల ఏవో గా కౌసల్య బాధ్యతల స్వీకరణ,



పెద్దకడుబూరు ,ఆగస్టు, 21 (శ్రీ చక్ర):-పెద్దకడబూరు మండల పరిషత్ కార్యాలయంలో కౌసల్య గురువారం ఏవో గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల ఎంపీపీ శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల ఏవో గా బాధ్యతలు చేపట్టిన కౌసల్యాను మండల ప్రజలకు,ప్రతినిధులకు అందుబాటులో ఉండీ మండల,గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ఏవో కౌసల్య ను కోరారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తానని మండల ఏవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**పదవ తరగతి ఉన్నత విద్యకు పునాది**
**విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, ఆగస్టు 21 (శ్రీచక్ర): పదవ తరగతిలో ఉత్తీర్ణత ఉన్నత విద్యకు పునాది అని, పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కృష్ణగిరి మండల కేంద్రం లోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ముందుగా టీచర్లతో సమావేశం అయ్యారు. బోధన ఎలా చేస్తున్నారు, ఎంత మంది ఉపాధ్యాయులున్నారు అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టికను పరిశీలించారు..21 మంది సిబ్బంది ఉన్నారని, కంప్యూటర్ టీచర్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్ట్ లు ఖాళీ గా ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు..ఈ పోస్టులను భర్తీకి ఉన్నతాధికారులకు పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు..పదవ తరగతిలో గత ఏడాది 86 శాతం ఉత్తీర్ణత సాధించారని, 14 శాతం ఎందుకు సాధించలేపోయాం అని విశ్లేషించుకుని, ఈ ఏడాది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి పెట్టాలన్నారు..ఏ సబ్జెక్ట్ లో ఎక్కువ ఫెయిల్ అయ్యారో, ఆ సబ్జెక్ట్ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వంట గదిని పరిశీలించారు.. గుడ్లపై రంగులు లేకపోవడంతో ఎందుకు రంగులు లేవని అధికారులను ప్రశ్నించారు..మోడల్ స్కూల్ లకు సరఫరా చేసే గుడ్ల కు రంగులు ఉండవని ఉపాధ్యాయులు వివరించారు.. గుడ్ల సైజ్, నాణ్యత ను మండల విద్యా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు రుచిగా, శుచిగా భోజనం అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సంభాషించారు. బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. పదవ తరగతి లో ఉత్తీర్ణత ఉన్నత విద్యకు పునాది వేస్తుందని, మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మలా కుమారి, ఎంఈ వో మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

**రైతులు నానో యూరియాను వాడండి:**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







కర్నూలు, ఆగస్టు 21 (శ్రీచక్ర): ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కృష్ణగిరి మండల కేంద్రంలోని ఆముదం పంటను పరిశీలించి, ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆముదం పంటను పరిశీలిస్తూ ఆముదం పంట పండిస్తున్న రైతు మధు తో మాట్లాడుతూ ఆముదం పంటకు ఎకరానికి ఎంత పెట్టుబడి పెడుతున్నారు ??ఎకరానికి ఎంత లాభం వస్తుందని రైతును అడిగి తెలుసుకున్నారు.. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు ఈ క్రాప్ బుకింగ్ చేశారని కలెక్టర్ వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో పంట నష్టం ఎన్యూమరేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. యూరియా కి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులు భూసార సంరక్షణకు వీలుగా నానో యూరియాను వాడాలని కలెక్టర్ సూచించారు..×జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించండిజిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగును ప్రోత్సహించి, రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు..ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న బ్రహ్మానందరెడ్డి అనే రైతు పొలాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, ఎన్ని ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.. ఆయిల్ పామ్ మొక్కలు నాటడానికి సంవత్సరానికి రైతులకు ప్రభుత్వం హెక్టార్ కు 5 వేల 250 రూపాయల సబ్సిడీ ఇవ్వడంతో పాటు అదే విధంగా అంతర పంటలు వేసుకునేందుకు 5 వేల 250 రూపాయలు మంజూరు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అందుకు సంబంధించిన డబ్బులు జమ అయ్యాయా అని కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు..నిధులు జమ అయ్యాయని రైతు తెలిపారు.. కృష్ణగిరి మండలంలో ఇప్పటివరకు ఎన్ని ఎకరాలలో ప్లాంటేషన్ చేయించడం జరిగిందని కలెక్టర్ హార్టికల్చర్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.. 30 హెక్టార్లలో సాగు చేశామని హార్టికల్చర్ అధికారి తెలిపారు..రైతులు పత్తి,కంది, మినుము, పెసర తదితర పంటలతో అంతర పంటల సాగు చేసుకోవాలని సూచించారు..హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ను పరిశీలించిన కలెక్టర్హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ ఉమ్మడి జిల్లాలో ఉన్న 68 చెరువులకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నీరు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.. హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ సమీపంలో ఉన్న ఒక రైతు పొలం నుండి పైప్ లైన్ వేసినట్లయితే 200 ఎకరాల పొలం సాగులోకి వస్తుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కొంతమంది రైతుకు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఒకసారి ఈ అంశాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ ప్రసాద్, ఎంపిడిఓ మోహన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలలో ప్రతి సంవత్సరం లాగే అందరూ గట్టిగా పని చేయాలి

**వినాయక విగ్రహాల అనుమతులకు విగ్రహ నిర్వాహకులు పోలీసు స్టేషన్ లకు రావలిసిన అవసరం లేదు**
**https://ganeshutsav.net.నివబి వెబ్సైట్ లో వివరాలు పొందుపరిస్తే స్థానిక పోలీసులు పరిశీలించి అనుమతులు మంజూరు**
**రోడ్డు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలి**
**రోడ్డు కు అడ్డంగా విగ్రహ మండపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదు**
**ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం**
**విగ్రహాలు తరలించేటప్పుడు కరెంట్ తీగల దగ్గర జాగ్రత్తలు పాటించాలి**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**










కర్నూలు, ఆగస్టు 21(శ్రీచక్ర): శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు గట్టిగా పని చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. పోలీసులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. వినాయక మండపాల అనుమతులకు ప్రత్యేక వెబ్సైట్ ఏర్పాటు చేశారన్నారు. ఆగష్టు 27 వ తేది వినాయకచవితి పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ఎలాంటి రుసుములూ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సులువుగా అనుమతులు పొందేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా ష్ట్రబిబిజూబ://ఇజీనివబష్ట్రబీబిబజీల.నివబి వెబ్సైట్ లో అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.విగ్రహా నిర్వాహకులైన దరఖాస్తుదారులు వారి చిరునామా, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు, నిమజ్జనం తేదీ, సమయం, విగ్రహాన్ని ఏ వాహనంలో తీసుకెళ్తారనే వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ వివరాల మేరకు స్థానిక పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు అనుమతులిస్తారన్నారు. పోలీసులు జారీ చేసే క్యూఆర్ కోడ్ పత్రాన్ని విగ్రహా నిర్వహకులైన దరఖాస్తుదారులు నేరుగా ఈ వెబ్ సైట్ నుంచే డౌన్లోడ్ చేసుకోని వినాయక విగ్రహాల దగ్గర ఉంచుకోవాలన్నారు. గస్తీ తిరిగే పోలీసు అధికారులు , పోలీసులు విగ్రహాం కు ఉన్న క్యూఆర్ కోడ్ ను గస్తీ తిరిగే బీట్ పోలీసులు తనిఖీలు చేస్తారన్నారు. పెద్ద వినాయక విగ్రహా మండపాల దగ్గర విగ్రహా నిర్వహకులు సిసి టివిలు ఏర్పాటు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద భక్తి పాటలు ఉదయం 6 నుండి రాత్రి 10 వరకు మాత్రమే ఉండాలన్నారు. హోరెత్తించే పెద్ద శబ్దాలతో వృద్దులకు, రోగులకు , విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదన్నారు. గణేష్ పండగ రాబోతున్న సంధర్బంగా పీస్ కమిటి సభ్యులతో పీస్ కమిటి మీటింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ శబ్ధం కాలుష్యం, ట్రాఫిక్ అంతరాయం లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విగ్రహాల వద్ద విగ్రహా నిర్వహకులు విధిగా ఒకరు కాపాలా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయాలన్నారు. కర్నూలులో సెప్టెంబర్ 4 న నిమజ్జనం ఉంటుందన్నారు. బందోబస్తులు సిద్ధం చేసుకోవాలన్నారు. కొత్త చట్టాల నిబందనలు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రతి కేసు వివరాలను సిసిటిఎన్ ఎస్ లో డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రతి సబ్ డివిజన్ కి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీ టీమ్ లు, క్రైం స్పాట్ వాహనాలు త్వరలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాట్సప్ ద్వారా గాని, మెయిల్ ఐడి గాని, రిజష్టర్ పోస్టు ద్వారా పోలీసులకు ఫిర్యాదులు వచ్చినప్పుడు తీవ్రమైనవి అయితే విచారించి కేసుల నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత పై హైకోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు తగ్గించే విధంగా డిజిటల్ సైన్ బోర్డు, హోర్డింగ్స్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. రౌడీ షీటర్స్ ను , కిరాయి హంతకుల ను ప్రతి ఆదివారం పోలీసుస్టేషన్ లలో కౌన్సిలింగ్ చేయాలన్నారు. అటువంటి వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. గత 3 నెలలో పోలీసుస్టేషన్ లలో కౌన్సిలింగ్ కు హాజరు కాని రౌడీషీటర్ల వివరాలను ఖచ్చితంగా పై అధికారులకు తెలియజేయాలన్నారు. కార్డన్ సెర్చ్ లు, నాకా బందిలు, వాహనాల తనిఖీలు తరుచుగా ఖచ్చితంగా చేయాలన్నారు. నేరాలు జరగకుండా నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ చేయాలన్నారు. శాంతిభద్రతలకు , తీవ్రమైన నేరాలకు పాల్పడే హిస్టరీ షీట్స్ ఉన్న వారిని జిల్లా బహిష్కరణ కోసం పిడి యాక్టులు సిద్ధం చేయాలన్నారు. పాత పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు. ఖైదీల ఎస్కార్ట్ కు వెళ్ళేటప్పుడు , ఇతర విధుల పట్ల పోలీసులు నిర్లక్ష్యంగా వహించరాదన్నారు. ఎవరైన విధుల పట్ల అలసత్వం వహించి ఎదైనా జరిగితే భాద్యులైన పోలీసులను పోలీసుశాఖ డిస్మిస్ చేస్తుందన్నారు. కొత్తగా వచ్చిన ప్రోబేషనరీ ఎస్సైలు ప్రతి క్రైమ్ మీటింగ్ తప్పనిసరిగా హాజరయ్యే విధంగా డిఎస్పీ స్థాయి అధికారులు , సంబంధిత పోలీసు అధికారులు చూసుకోవాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత , భార్గవి, సిఐలు , ఎస్సైలు, పాల్గొన్నారు.

# పురవీధుల్లో పందులు స్వైర విహారం

**భయ భ్రాంతులకు గురవుతున్న ప్రజలు**
**అడ్డు అదుపు లేకుండా తిరుగుతున్న వరాహాలు**
**ఇళ్లల్లోకి చొరబడుతున్నా పట్టించుకోని అధికారులు**
**గొల్లపాలెంలో ఏ వీధి చూసిన ఇదే తంతు**





కాజులూరు, ఆగస్టు 20( శ్రీచక్ర)గ్రామ పురవీధుల్లో వరహాలు (పందులు)అడ్డు అదుపు లేకుండా తిరగడంతో ఆయాచోట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అంతటితో ఆగకుండా ఇళ్లల్లో సైతం చొరబడి పోవడం మరింతగా పందుల ఈ స్వైర విహారానికి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాజులూరు మండలం గొల్లపాలెం లో ఈ తరహా తంతు గ్రామంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా పందులు స్వైర విహారం చేయడం పరిపాటైయిపోయింది. అయితే ఇలా విచ్చలవిడిగా నిత్యం స్వైర విహారలు చేస్తున్న పందుల విషయంలో అధికారులు పట్టినట్లు వ్యవహరించడం గ్రామంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న ఇళ్లల్లో ఎప్పుడూ ఏం జరుగుతుందో అన్నటువంటి భయానికి గురవుతూ బిక్కు బిక్కుమంటూ పందులు వస్తుంటే చాలు ఏం చేయాలో దిక్కు చేస్తున్న పరిస్థితి దాపురించింది. దీనికి తోడు ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా ఇలా విచ్చలవిడిగా పురవీధుల్లో పందులు తిరుగుతుంటే ఎప్పుడు ఏ రోగాల బారిన పడతామన్న భయం కూడా ప్రజల్లో వెంటాడుతోంది. అయితే ఈ విషయంలో పలుమార్లు గ్రామంలో పందుల పెంపకం దారులకు సంబంధిత పంచాయతీ అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికి ఖాతర చేయకుండా పదే పదే ఇలా పందులను గ్రామంలోకి వదిలివేయడం పట్ల గ్రామంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా అధికారులు ఈ విషయంలో స్పందించి పందుల అను పురవీధుల్లో తెరకుండా అరికట్టే చర్యలు చేపట్టాలని గొల్లపాలెం గ్రామంలో ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలి: జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు






భీమవరం ఆగస్టు21( శ్రీచక్ర )గురువారం జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరం నందు ఆంధ్ర ప్రదేశ్ తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం - 2007 మరియు 2011 నియమావళిపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన పశ్చిమ గోదావరి జిల్లాలోని జిల్లా అధికారులు అందరకూ హైదరాబాదు ఆర్ ఆర్ టి సి ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టాల అమలు మన జిల్లాలో బాగా జరుగుతుందని, అలాగే కేసుల పరిష్కారం కూడా త్వరితగతిన జరుగుచున్నాయన్నారు. కట్టుదిట్టంగా చట్టాల అమలుకు అధికారులు, పోలీస్ సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్డాల సత్యనారాయణ, సెక్రటరీ చిట్టి వెంకయ్య, భీమవరం అధ్యక్షులు నల్లం నాగేశ్వరరావు, సెక్రటరీ బోనం పాండురంగారావు, సభ్యులు గాంధీ, మట్లపూడి సత్యనారాయణ, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృత్తుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చించినాడ బ్రిడ్జి వద్ద చేపట్టిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం ఆగస్టు 21( శ్రీచక్ర. )గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ చించినాడ బ్రిడ్జి వద్ద చేపట్టిన మరమ్మత్తు పనులను ఆకస్మికంగా పరిశీలించి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంత మేరకు మరమత్తు పనులు పూర్తయినవి, ఇంకను పూర్తి చేయవలసిన పనులపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈరోజు నుండి ట్రాఫిక్ ఆంక్షలను సడలించి యధావిధిగా రవాణాకు అంగీకరించాలని తెలిపారు. ఈ సందర్భంలో నర్సాపురం ఆర్డీవో దాసి రాజు, తదితరులు ఉన్నారు



# నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

**డి.జె.లు, సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు బంద్**
**కమిషనర్ ఎన్.మౌర్య ప్రత్యేక సూచనలు**



తిరుపతి,ఆగస్టు22(శ్రీచక్ర):వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, వినాయక సాగర్ లో నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో వినాయక చవితి నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. వినాయక చవితి, నిమజ్జనంలో ఆయా విభాగాల అధికారులు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందరూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. నగరంలో విగ్రహాలు ఏర్పాటు చేసేవారికి అన్ని అనుమతులు పొందేందుకు సింగిల్ విండో సిస్టమ్ ఏర్పాటు చేశామని, తద్వారా త్వరగా అనుమతులు పొందవచ్చునని అన్నారు. ఇక విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల నుండి వినాయక సాగర్ కు వెళ్ళే మార్గాల రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆయా మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఇబ్బంది లేకుండా పాండ్ లో నీరు నింపాలని, ర్యాంప్ ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాలను ఏపటికప్పుడు శుభ్రం చేయించాలని శానిటరీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఎక్కువ వెలుగులు వచ్చేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎస్పిడిసిఎల్ అధికారులకు సూచించారు. అరటి మాన్లు, మామిడి తోరణాలు, తదితర అలంకరణలు, డివైడర్లు ఏర్పాటు చేయాలని టిటిడి అధికారులకు సూచించారు. బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని ఫైర్, మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు సూచించారు. మండపాల వద్ద సినిమా పాటలు, అశ్లీల నృత్యాల ప్రదర్శనలు లేకుండా చూడాలని అన్నారు. ఊరేగింపులో డీజే సౌండ్లు లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. విగ్రహాలు తీసుకెళ్లే మార్గంలో చెట్లు, విద్యుత్ వైర్లు అడ్డం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. 108 వాహనాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు గతంలో జరిగిన నిమజ్జన ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని అందరూ కలసి కట్టుగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహ ఆచారి, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు మెంబర్ విజయకుమార్, ఏఎస్పీ వ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, ఎస్పిడిసిఎల్ ఎస్.ఈ. సురేంద్ర నాయుడు, తుడా సెక్రటరీ డాక్టర్ శ్రీకాంత్, ఈ.ఈ.రవీంద్ర, డి.సి.పి.ఖాన్, డిఎస్పీ లు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, ఫైర్, ఆర్టీసీ, మత్స్య శాఖ, టూరిజం శాఖ, వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు సామంచి శ్రీనివాస్,గుండాల గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లుకు చెందిన యువ ఆస్ట్రోనాట్ జాహ్నవి డాంగేటి భవిష్యత్తుకు కేంద్రం నుంచి పూర్తి సహకారం

**- కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీచిన్న వయసులోనే విదేశీ అనలాగ్ ఆస్ట్రోనాట్‌గా, మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించిన జాహ్నవి?**





ఢిల్లీ/భీమవరం, ఆగస్టు 21: శ్రీ చక్ర. అమెరికాలోని ప్రైవేట్ అంతరిక్ష పరిశోధనా సంస్థ 'టైటాన్ స్పేస్ ఇండస్ట్రీస్ ( టి ఎస్ ఐ )' 2029లో నిర్వహించే అంతరిక్ష యాత్రకు ఆస్ట్రోనాట్ కాండిడేట్ (అస్కాన్) ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన యువతి జాహ్నవి డాంగేటి (23) గురువారం ఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2022లో పోలాండ్‌లోని క్రాకోవ్‌లో ఉన్న అనలాగ్ ఆస్ట్రోనాట్ ట్రైనింగ్ సెంటర్ ( ఏఏ టి సి )లో చిన్న వయసులోనే విదేశీ అనలాగ్ ఆస్ట్రోనాట్‌గా, మొదటి భారతీయ మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు.?జాతీయ అంతరిక్ష వారోత్సవాల సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను కలిసిన జాహ్నవి, తన భవిష్యత్తు ప్రణాళికలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి ప్రతిభ, కృషిని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ అభినందించారు. జాహ్నవి లాంటి యువత భారతదేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. జాహ్నవి డాంగేటి దేశానికి మరింత పేరు తీసుకొచ్చేందుకు అన్ని విధాలా ఆమె శిక్షణ, భవిష్యత్ అంతరిక్ష పరిశోధన కార్యక్రమాలకు అవసరమైన పూర్తి సహకారం వ్యక్తిగతంగానూ, కేంద్ర ప్రభుత్వం తరపున అందిస్తాం అని ఆమెకు హామీ ఇచ్చారు. ?ఈ సందర్భంగా జాహ్నవి మాట్లాడుతూ కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఇచ్చిన హామీ తనకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందని, తన లక్ష్య సాధనకు మరింత స్ఫూర్తినిస్తుందని చెప్పారు. జాహ్నవి ఎంపిక యువతకు, ముఖ్యంగా మహిళలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందని, ఇది దేశంలో అంతరిక్ష పరిశోధనల పట్ల మరింత ఆసక్తిని పెంచుతుందని శ్రీనివాస వర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మూడవరోజు ఉద్యానవన సహాయకుల కోసం శిక్షణా శిబిరం నిర్వహణ







పాలకొల్లు ఆగస్టు 21, శ్రీ చక్ర పాలకొల్లు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పోడూరు, ఆచంట మండలాల గ్రామ స్థాయి మరియు ఉద్యానవన సహాయకుల కోసం నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం మూడవరోజు గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకుల వెంకటేశ్వరరావు పాలకొల్లు సహాయ సంచాలకులు ×మురళీ కృష్ణ, పాలకొల్లు ఏవో ××రాజశేఖర్, ఆచంట ఏవో ×నాగరాజు× పాల్గొన్నారు.కార్యక్రమం ×ప్రకృతి వ్యవసాయ ప్రార్థన, ××ప్రతిజ్ఞ× మరియు ××పరిచయాలతో×ప్రారంభించారు. ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా వారు చార్ట్ ప్రెజెంటేషన్ చేస్తున్నప్పుడు జె డి ఏ వెంకటేశ్వరరావు పంట వైవిధ్యత ఈ డెల్టా ఏరియాలో ఎలా చేయగల మో సలహాలు సూచనలు అందరిని అడిగారు. ప్రతి ఒక్కరూ 4 రైతులను దత్తత తీసుకొని వారితో ప్రకృతి వ్యవసాయం చేయాలని వివరించి పశ్చిమగోదావరి జిల్లా ఏ గ్రేడ్ మోడల్ ను వేయించాలని ఈ విషయాన్ని వివరించారు. మీరు మీ రైతుల చేయించినప్పుడు ఈ శిక్షణ కార్యక్రమం యొక్క సార్ధకత ఉంటుందని వివరించారు అందరూ ఒక ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రైతులు బాగుండాలి రైతు యొక్క ఆదాయం పెరగాలి. ఒక వరి పంట మీద ఆధారపడితే ఆదాయం రాదు మోడల్స్ మీద దృష్టి సారించాలి అని వివరించారు. నవధాన్యాలు సాగు వేసినప్పుడు 80 శాతం ప్రకృతి వ్యవసాయంలో కి వచ్చినట్లుని వివరించారు. అనంతరం ఈ పంట గురించి మరియు పంట కోత ప్రయోగం గురించి వివరించారు సహాయ సంచాలకులు ×మురళీ కృష్ణ× మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయం లో ఉపయోగించే వివిధ ఇన్పుట్స్ యొక్క ప్రాముఖ్యత, వాటి పనితీరు, రైతులకు కలిగే లాభాలపై ప్రతి సహాయకుడు లోతుగా అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవ సాయంలో చేరిన కొత్త గ్రామాలు పాత గ్రామాలు మండలి ఇన్చార్జి దగ్గర నుంచి వివరాలు వారికి వివరించారు. తర్వాత డివిజన్ ఇంచా ర్జ్ అప్పారావు నవధాన్యాల యొక్క ఉపయోగాలు మరి ప్రకృతి వ్యవ సాయం యొక్క ఉపయోగాలు వివరించారు. అనంతరం ఈవీసీ సార్ వీడియోలో ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాలు వీడియో రూపంలో చూపించారు. వాటి యొక్క వివరాలు ఉపయోగాలు ఎం ఎం టి ఎల్ మురళి కృష్ణ వివరించారు. తయారీ, వినియోగంపై ప్ ఈ శిక్షణలో మూడు మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్డు కులములకు చెందిన యువతకు హెవీ మోటార్ వెహికల్ ( హెచ్ఎంవి ) డ్రైవర్ శిక్షణ.,-ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేరుగ ముక్కంటి.



ఏలూరు ఆగస్టు 21 శ్రీ చక్ర.పశ్చిమ గోదావరి జిల్లాలోని షెడ్యూల్డు కులములకు చెందిన యువతకు హెవీ మోటార్ వెహికల్ ( హెచ్ఎంవి ) డ్రైవర్ శిక్షణను యస్.సి కార్పోరేషన్ వారి సౌజన్యముతో ఏపిపిటిడి (ఏపీఎస్ఆర్టీసీ) వారి సారధ్యములో ఆసక్తి కలిగి అర్హులైన అభ్యర్ధులకు అందించుటకు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేరుగ ముక్కంటి గురువారం తెలిపారు.. ప్రతి అభ్యర్థికి శిక్షణకు అయ్యే ఖర్చు రూ.20,000లను యస్.సి కార్పోరేషన్ భరించనుందన్నారు.అభ్యర్థుల ఎంపిక:జిల్లా నుండి 5 మంది పురుషులు మరియు 5 మంది మహిళలు సహా మొత్తం 10 మంది అభ్యర్థులను జిల్లా కలెక్టరు ఆధ్వర్యములోని కమిటీ అర్హతల మేరకు ఎంపిక చేస్తుంది.అర్హతలు:?దరఖాస్తుదారులు లైట్ మోటార్ వెహికల్ (ఎల్ఎంవి) లైసెన్స్ తీసుకుని కనీసం ఒక సంవత్సరం అయ్యి వుండాలి.?హెవీ డ్రైవింగ్ లెర్నర్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్ ) కూడా ఉండాలి.?కనీస వయస్సు 20 సంవత్సరాలు. 40 సంవత్సరాలు దాటిన అభ్యర్థులు తప్పనిసరిగా మెడికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ సమర్పించవలయును.?ఎల్ఎల్ఆర్ హెచ్ఎఫ్వి డ్రైవింగ్ లైసెన్స్ కోసం అయ్యే ఖర్చును అభ్యర్థులే భరించాలి.శిక్షణ వివరాలు:?శిక్షణ నాన్-రెసిడెన్షియల్ మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ( ఏపీఎస్ఆర్టీసీ ) యొక్క డ్రైవింగ్ శిక్షణ పాఠశాలలలో జరుగుతుంది.?శిక్షణ వ్యవధి40రోజులు.?శిక్షణలో థియరిటికల్ ప్రాక్టికల్ శిక్షణ రెండూ అందించబడును.దరఖాస్తులు స్వీకరించుటకు గడువు :21ఆగష్టు,2025 నుండి 27 ఆగష్టు, 2025 వరకు.శిక్షణ ప్రారంభం: సెప్టెంబర్ 5, 2025 నుండి.సాధారణ షరతులు:? శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఎలాంటి స్టైఫండ్ లేదా బస్ పాస్ ఇవ్వబడదు. ?అభ్యర్థులు శిక్షణకు పూర్తి ఖాకీ యూనిఫాంలో హాజరు కావాలి.? శిక్షణ సమయంలో కలిగే నష్టాలు లేదా ప్రమాదాలకు అభ్యర్థులే బాధ్యత వహించాలి.?ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన (పిఎంఎస్‌బివై)కింద తప్పనిసరి బీమా ప్రీమియంను అభ్యర్థులు చెల్లించాలి, కాని దాని వార్షిక ప్రీమియంను మాత్రము యస్.సి కార్పోరేషన్ భరిస్తుంది.హెవీ మోటార్ వెహికల్ ( హెచ్ఎంవి ) డ్రైవర్ శిక్షణను నేర్చుకొనుటకు ఆసక్తి కలిగిన షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులు పొందు నిమిత్తం 21 ఆగష్టు, 2025 నుండి 27 ఆగష్టు, 2025 వరకు భీమవరం కలెక్టరేట్ నందు వున్న సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయపు పని వేళలలో సంప్రదించి దరఖాస్తులు పొందవలసినదిగా ముక్కంటి తెలిపారు. పూరించిన దరఖాస్తులను ది.27 ఆగష్టు, 2025 సాయంత్రం 5.00గం.లోగా యస్.సి కార్పోరేషన్, ఏలూరు కార్యాలయమునందు స్వయముగా అందజేయవలసినదిగా కోరడమైనది. తదుపరి వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని తెలియజేయడమైనది. ఈ కార్యాలయపు సిబ్బంది శ్రీ పి ప్రదీప్ కుమార్ - 9640294967 వారిని పై విషయమై సందేహములున్న యెడల సంప్రదించాలన్నారు.

## గణేష్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి: గొల్లపాలెం ఎస్ఐ మోహన్ కుమార్.



కాజులూరు, ఆగస్టు 21( శ్రీచక్ర) రానున్న వినాయక చవితి పురస్కరించుకుని గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గొల్లపాలెం ఎస్ఐ ఎం మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు, మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాల్నారు గణేష్ మండపాలు, పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరిగా పొందాలని స్పష్టం చేస్తూ, మండపాల ఏర్పాటుకు ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా సులభంగా అనుమతులు గణేష్ ఉత్సవాలు నిర్వహించబోయే వ్యక్తులు ముందుగా ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు పొందవచ్చు అని అన్నారు ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమర్జనంకు అనుమతులు సులభంగా పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు విధానం చేయు విధానం. వెబ్సైటులోకి వెళ్లి న్యూ అప్లికేషన్ క్లిక్ చేయాలని మొబైల్ నంబర్ ఎంటర్ చేసి ఒటిపి ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుందని చెప్పారు. దరఖాస్తు ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు. దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా సోసియేషన్, కమిటీ పేరు. గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు. ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుందో. ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు. గణేష్ నిమర్జనం తేది, సమయం, వాహన వివరాలు. దరఖాస్తు సమర్పణ అనంతరం సంబంధిత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని తెలిపారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని గొల్లపాలెం మోహన్ కుమార్ ఈసందర్భంగా కోరారు.

## ఎరువులు అదికదరలకు విక్రయిస్తే కఠిన చర్యలు జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు





రామచంద్రపురం, ఆగస్టు 21( శ్రీచక్ర)రామచంద్రపురంలో పలు ఎరువుల షాపులను జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు ఎరువులు గోడౌన్లను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసంర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎవరికీ కూడా ఎరువుల కొరత రాకూడదని , ఎంఆర్పి రేట్ల కన్నా అధికంగా అమ్మకూడదని లేనియెడల ఎరువుల డీలర్ల పై కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి ఎరువులు రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని డీలర్లు అదేవిధంగా గోడౌన్ ఉన్న నిల్వ ఉన్న స్టాక్ కి మరియు ఆన్లైన్లో ఉన్న స్టాకు సమానంగా ఎటువంటి తేడాలు లేకుండా ఉండాలి అని తెలియచేశారు. అలాగే రైతులందరూ కూడా నానో ఎరువుల మీద అవగాహన కల్పించుకోవాలని తప్పనిసరిగా నానో ఎరువులు వాడకం ప్రారంభించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి. నాగ కుమార్, మండల వ్యవసాయ అధికారి టివిఆర్ మణిదీప్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కనుపూరుబి నాయుడుపేట సాగర్ మాల రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నాయుడుపేట,ఆగస్టు 21(శ్రీచక్ర ):నాయుడుపేట సాగరమాల రోడ్డు పనులను సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, నెల్లూరు నేషనల్ హైవే పిడి చౌదరి,తహశీల్దార్ రాజేంద్ర తో కలిసి పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సాగర మాల రోడ్డుకు సంబంధించి రైతులకు సర్వీస్ రోడ్డు విషయమై జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని రైతులకు తెలియజేశారు.

# నేతన్నల సమస్యలు చేనేత జౌళి శాఖ మంత్రి సవిత దృష్టికి :కార్మిక మంత్రి సుభాష్,

## చేనేత కార్మికుల సమస్యలపై మంత్రి సుభాశ్ కి హామీ ఇచ్చిన మంత్రి సవిత





రామచంద్రపురం, ఆగస్టు 21( శ్రీచక్ర) రామచంద్రాపురంలో నియోజక వర్గంలోని చేనేతల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హామీ ఇచ్చారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల చేనేత జాతీయ దినోత్సవం సందర్భంగా నేతన్నల ఆర్థిక భరోసా కలిగించేలా ప్రకటించిన పథకాలపై మంత్రి సుభాశ్ హర్షం వ్యక్తంచేశారు. రామచంద్రాపురం నియోజక వర్గంలో చేనేత సమస్యలను మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్ళారు. నియోజక వర్గంలోని కె.గంగవరం అద్దంపల్లి గ్రామానికి చెందిన చేనేత సొసైటీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నేతన్న ఆర్థిక ఉన్నతికి, 365 రోజులూ ఉపాధి కల్పనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఉచిత విద్యుత్ పథకం ప్రారంభం, 5 శాతం జీఎస్టీ రియింబర్స్ మెంట్ మినహాయింపు, త్రిఫ్ట్ ఫండ్ నిధుల మంజూరుతో పాటు నేతన్న భరోసా పేరుతో ఏడాది రూ.25 వేలు అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం వల్ల చేనేతలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. రామచంద్రపురం నియోజక వర్గ చేనేతల సమస్యల పరిష్కారానికి మంత్రి సవిత సుముఖం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, నేతన్నలు పాల్గొన్నారు.

## ఎస్ఈ తో కలిసి ఎమ్మెల్యే 3 మండలాల్లో సుడిగాలి పర్యటన



పిచ్చాటూరు,ఆగస్టు 21(శ్రీచక్ర): నాగలాపురం నుండి వయా టీపీ కోట మీదుగా చినపాండూరు వరకు రోడ్డు నిర్మాణంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ ను కోరారు. గురువారం మధ్యాహ్నం అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ తో కలిసి నారాయణవనం,పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి దుస్థితిలో ఉన్న రోడ్లను పరిశీలించారు. మొదటగా ఎమ్మెల్యే, ఆర్ అండ్ బి ఎస్ఈ నారాయణవనం మండలం పాలమంగళం చేరుకొని అరుణ నది పై 90 శాతం పూర్తయిన బ్రిడ్జి ని పరిశీలించారు. వర్షం వచ్చే ప్రతిసారి నదిలో నీరు ప్రవహించి నదికి అవతలి గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి అవస్థలు పడుతున్నారని, 90 శాతం నిర్మాణం పూర్తయిన ఈ బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి త్వరితగతిన ప్రారంభిం చాలని ఎమ్మెల్యే కోరారు. అక్కడ నుండి పిచ్చాటూరు మండలం రామగిరి చేరుకొని గత ఏడాది నిర్మాణం పూర్తిచేసిన వాలీశ్వర స్వామి ఆలయ రోడ్డును వారు సందర్శించారు. ఈ రోడ్డు కలెక్టర్ గ్రాంటు లో నిర్మించామని, అయితే ఇప్పటి వరకు కాంట్రాక్టర్ కు బిల్లు చెల్లించ లేదని, ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్ అండ్ బి ఎస్ఈ రాజా నాయక్ ను ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. అక్కడ నుండి నాగలాపురం చేరుకొని దుస్థితిలో ఉన్న టీ వీ కోట రోడ్డు ను పరిశీలించారు. నాగలాపురం - చిన్న పాండూరు రోడ్డు ను డబుల్ రోడ్డు గా విస్తరించి నిర్మాణం చేపట్టడానికి రూ.71 కోట్లు, సింగిల్ రోడ్డు గా నిర్మించడానికి రూ.9 కోట్లు తో రెండు ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపామని త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. చివరగా దాసుకుప్పం బైపాస్ రోడ్డు ను ఎమ్మెల్యే,ఆర్ అండ్ బి ఎస్ఈ సందర్శించారు. ఈ రోడ్డు అలైన్మెంట్ 150 అడుగుల నుండి 100 అడుగులకు కుదించి ప్రతిపాదనను సవరించి ప్రభుత్వానికి సమర్పించామని, వెంటనే సవరణ ప్రతిపాదనను ఆమోదించి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్ అండ్ బి డీఈ అమర్నాద్ రెడ్డి, ఏఈ ఇజ్రాయిల్,కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ కే.జె జె రావు



కోట ఆగస్థు 20 (శ్రీ చక్ర ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్య లు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని కోట తహసీల్దార్ కటారి జయ జయ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని మద్దలి, కేశవరం, చిట్టేడు గ్రామాల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెట్టమెదటి సారిగా చేపడుతున్న భూ సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కటారి జయ జయ రావు మాట్లాడుతూ రెవెన్యూలో రైతులకు పలు సమస్యలు ఉంటాయనే నేపథ్యంలో వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగ పడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు,లింక్ డ్యాకమెంట్లు,రిజిస్ట్రేషన్ స్లాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కటారి జయ జయ రావు, ఆర్ ఐ ప్రసాద్,మండల సర్వేయర్ గోపిరెడ్డి, వి ఆర్ ఓ పోలయ్య,రెవెన్యూ సిబ్బంది, స్థానిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విశాఖ కేంద్రంగా వ్యూహ రచనలు

విశాఖపట్టణం, ఆగస్టు 21,ఆగస్టు 30, 2025న విశాఖపట్నంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో జనసేన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశం జనసేన అధినేత , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుండి జనసేన కార్యకర్తలు, నాయకులు హాజరవుతారు. జనసేన పార్టీ కార్యకర్తలు మరియు నాయకులను ఏకతాటిపైకి తీసుకురావడం, భవిష్యత్తు రాజకీయ వ్యూహాలను చర్చించడం కోసం దీనిని ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో కార్యకర్తలకు ముఖ్యమైన సందేశం ఇవ్వనున్నారు, ఇది పార్టీ లక్ష్యాలు, కూటమి ప్రభుత్వంలో జనసేన పాత్ర, రాష్ట్ర రాజకీయాలపై దృష్టి సారించే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల నుండి జనసేన కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం రెండు రాష్ట్రాలలో పార్టీని బలోపేతం చేయడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని బావిస్తున్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆగస్టు 19న విశాఖపట్నంలోని పౌర గ్రంథాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను సమీక్షించారు. జనసేన పార్టీ తన మొదటి ఆవిర్భావ సభను 2014లో విశాఖపట్నంలోనే నిర్వహించింది. 2024 ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం పార్టీ, మరియు భారతీయ జనతా పార్టీతో కలిసి ఔఆం కూటమిగా పోటీ చేసి, 175 అసెంబ్లీ సీట్లలో 164 సీట్లను గెలుచుకుంది. జనసేన 21 అసెంబ్లీ సీట్లు , 2 లోక్సభ సీట్లను 100% స్ట్రైక్ రేట్తో గెలిచింది. ఈ సమావేశం ఈ విజయాన్ని జరుపుకోవడానికి, భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించడానికి ఒక వేదికగా ఉపయోగపడవచ్చునని క్యాడర్ భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్లో ఔఆం కూటమి ప్రభుత్వంలో జనసేన కీలక భాగస్వామిగా ఉంది. ఈ సమావేశం ప్రభుత్వంలో జనసేన బాధ్యతలను , రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించడంపై చర్చిస్తారు. జనసేన తెలంగాణలో 2023 అసెంబ్లీ ఎన్నికలలో 8 సీట్లలో పోటీ చేసింది, కానీ గెలవలేదు. ఈ సమావేశం తెలంగాణలో పార్టీ బలోపేతానికి ఒక అవకాశంగా ఉపయోగపడవచ్చునని భావిస్తున్నారు. ఏపీలో జనసేన పార్టీ విజయం తర్వాత పవన్ కళ్యాణ్ బిజీ అయిపోయారు. డిప్యూటీ సీఎంగా ఆయన తీరిక లేకుండా ఉంటున్నారు. అదే సమయంలో ఆయన పూర్తి చేయాల్సిన సినిమాలనూ గ్యాప్లలో పూర్తి చేస్తున్నారు. ఇక పార్టీపై కూడా దృష్టి సారించాలని అనుకుంటున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగాల్సి ఉంది. అదే సమయంలో ఏపీలోనూ కూటమి పార్టీలతో సమన్వయం చేసుకోవడంపై ఆయన కసరత్తు చేయాల్సి ఉంది.

## శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానమును సందర్శించిన సుప్రీం కోర్టు జడ్జి సంజయ్ కరోల్



నాగలాపురం,ఆగస్టు21(శ్రీచక్ర): తిరుపతి జిల్లా,నాగలాపురం మండలం సురుటపల్లి గ్రామంలో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానమును సుప్రీం కోర్టు జడ్జి సంజయ్ కరోల్,తన కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగినది. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో జడ్జి ని ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదములను మరియు స్వామి వారి ఫోటోను బహుకరించడం జరిగినది. దర్శనంఅనంతరంజడ్జి ఈఆలయంసందర్శించడం చాలా ఆనందంగా ఉంది అంటూ ముఖ్యంగా ఈ ఆలయంలో శ్రీ గౌరీ సమేత దక్షిణామూర్తి స్వామివారిని దర్శించుకోవడం వలన తాను సంతోషంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర కేంద్రంగా రాజకీయం

## ప్రతిపక్షంలో ఉంటేనే ప్రశ్నలా...

విశాఖపట్టణం, ఆగస్టు 21, ఉత్తరాంధ్రపై( జనసేన ఫోకస్ పెట్టింది. ఉత్తరాంధ్రలో బలం పెంచుకోవాలని భావిస్తోంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో విశేష ప్రభావం చూపింది జనసేన. సీట్లతో పాటు ఓట్ల పరంగా మంచి మార్కులే సాధించింది. అందుకే దానిని కొనసాగిస్తూ.. మరింత బలంగా ముందుకెళ్లాలని చూస్తోంది. అందులో భాగంగా ఈనెల 30న విశాఖ నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. అందుకు సంబంధించి ఏర్పాట్లను కూడా చేస్తోంది. జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పిఠాపురంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. అటు తర్వాత పార్టీ పరంగా ఇది రెండో సభ. విశాఖ మున్సిపల్ స్టేడియంలో ఈ సభ జరగనుంది. మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సభా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జనసేనకు పట్టున్న ప్రాంతం కావడంతో సభ భారీ స్థాయిలో జరుగుతుందని అంచనాలు ఉన్నాయి. గోదావరి జిల్లాల తర్వాత జనసేనకు పట్టున్న ప్రాంతం విశాఖ మొన్నటి ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఆ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలకు పోటీచేసి అన్నిచోట్ల గెలిచింది. విశాఖ దక్షిణం, అనకాపల్లి, ఎలమంచిలి, పెందుర్తి, చోడవరంలో ఘనవిజయం సాధించింది. అదే సమయంలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గాలను సైతం కైవసం చేసుకుంది. అటు కూటమి గెలుపులో కీలకపాత్ర పోషించింది. అయితే ఈసారి ఉత్తరాంధ్రలో ఇప్పుడు లభించిన ఏడు స్థానాలతో పాటు మరి కొన్ని స్థానాల్లో గెలుపు కోసం వ్యూహరచన చేస్తోంది. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తికానుంది. ఉత్తరాంధ్రలో పెరిగే సీట్లపై ఇప్పటినుంచి ఫోకస్ పెట్టాలని భావిస్తోంది. దీనిపై పార్టీ శ్రేణులకు అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారు. విశాఖలో కూటమి నిలబడాలి అంటే జనసేన మద్దతు కీలకము. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ పట్టు కోసం ఆరాటపడుతూనే ఉంది. కానీ పట్టు పెంచుకోలేకపోతోంది. అయితే గత ఎన్నికల్లో జనసేన మద్దతు కూటమికి దక్కడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గల్లంతు అయింది. ఇక్కడ పవన్ అభిమానులు అధికం. కాపు సామాజిక వర్గ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందుకే జనసేన ఇక్కడ ఎంత బలోపేతం అయితే కూటమికి అంత లాభం. అందుకే ఈనెల 30న జనసేన విస్తృత స్థాయి సభకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందించనుంది. చాలా రోజుల తర్వాత జనసేన సభ కావడంతో ఆ పార్టీ హైకమాండ్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల కూటమిలో సమన్వయ లోపం కనిపిస్తోంది. ప్రధానంగా జన సేన అభిమానులు సోషల్ మీడియాలో తలోవైపుగా మాట్లాడుతున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసే అవకాశం ఉంది.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆసియా కప్‌లో ఆడేందుకు భారత జట్టుకు గ్రీన్ సిగ్నల్..!

### మల్టీ నేషనల్ టోర్నీలు అడ్డుకోబోమన్న క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలు..!

ఒబతిజీ అబీజూ । భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఆసియా కప్‌లో పాల్గొననున్నది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌ను టీమిండియా ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, తాజాగా బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. భారత జట్టును ఆసియా కప్‌లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఆపదంటూ క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం పేర్కొంది. ఇప్పటికే భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో జట్లు ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నట్లుగా నివేదిక తెలిపింది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలు కానున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని గుర్తు చేస్తూ అమాయక పర్యాటకుల ప్రాణాలు తీశారని.. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశంతో క్రికెట్ ఏంటని పలువురు మండిపడుతున్నారు. ఆసియా కప్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.భారత్-పాకిస్తాన్ మధ్య ఇప్పటికే ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని.. మల్టీ నేషనల్ టోర్నీల్లో ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ కార్యకలాపాలకు సంబంధించి పాకిస్తాన్‌తో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఓ విధానం అమలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పాకిస్తాన్‌తో పాల్గొనే క్రీడా కార్యక్రమాలపై భారతదేశ విధానం.. ఆ దేశంతో వ్యవహరించే మొత్తం విధానాన్ని ప్రతిబింబిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. 'ఒక దేశంలోని ద్వైపాక్షిక క్రీడా కార్యక్రమాల విషయానికి వస్తే.. భారత జట్లు పాకిస్తాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనవు.. పాకిస్తాన్ జట్లను భారత్‌లో ఆడేందుకు అనుమతించమని.. అయితే, మల్టీ నేషనల్ టోర్నీలు మాత్రం ప్రభావితం కావు. ఆసియా కప్ మల్టీ నేషనల్ టోర్నీ కాబట్టి భారత క్రికెట్ జట్టును మేం అడ్డుకోం. కానీ, పాకిస్తాన్ భారత గడ్డపై ద్వైపాక్షిక మ్యాచులు ఆడటానికి అనుమతించం. కానీ, ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉన్నందున మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లలో ఆడకుండా వారిని ఆపం' అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ఆసియా కప్ ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఈ టోర్నీకి యూఏఈ వేదికగా జరుగనున్నది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూపులో ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. టోర్నీ బీసీసీఐ నిర్వహించనుండగా.. యూఏసీ వేదికగా నిర్వహించనున్నారు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, ఒమన్ జట్లు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నాయి.అయితే, ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ సంఘటనల నేపథ్యంలో మ్యాచ్‌పై పలు పార్టీల నేతలతో పాటు పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఇటీవల భారత క్రికెటర్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (చిఅఒ)లో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరించిన విషయం తెలిసిందే. హర్భజన్ సింగ్, కేదార్ జాదవ్ వంటి చాలా మంది మాజీ క్రికెటర్లు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు చిరకాల ప్రత్యర్థులు పోటీపడడం ఇదే మొదటిసారి. ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు మూడుసార్లు పోటీపడే అవకాశం ఉంది. గ్రూప్ దశ తర్వాత, రెండు జట్లు సూపర్ ఫోర్ దశలో, ఫైనల్‌లో కూడా తలపడే అవకాశాలు ఉన్నాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. భారత జట్టు సెప్టెంబర్ 10న యుఏఈతో జరిగే ఆసియా కప్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడుతుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడుతుంది, గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది.




## గంభీరుడు వచ్చారు.. ఆటగాళ్లకు కొత్త తలనొప్పి తెచ్చారు!

భారత క్రికెట్ జట్టులో ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి కోచ్ గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో మరో కొత్త పరీక్షను ప్రవేశపెట్టారు. గతంలో రవిశాస్త్రి కోచ్‌గా ఉన్నప్పుడు యో-యో టెస్ట్ ఎలా తప్పనిసరి అయ్యిందో.. ఇప్పుడు కొత్త ఫిట్‌నెస్ అండ్ కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లే రూక్స్ సూచనతో బ్రాంకో టెస్ట్‌ను అమలు చేయనున్నారు. 'బ్రాంకో టెస్ట్' అని పిలవబడే ఈ పరీక్ష ఇకపై భారత క్రికెటర్ల ఓర్పు, పరుగు సామర్థ్యాన్ని అత్యున్నత స్థాయిలో పరీక్షిస్తుంది.భారత జట్టుకు కొత్త ఫిట్‌నెస్, కండిషనింగ్ కోచ్‌గా తిరిగి బాధ్యతలు చేపట్టిన అడ్రియన్ లే రూక్స్ ఈ కొత్త పరీక్షను సూచించారు. భారత ఆటగాళ్లు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్లు, జిమ్‌లో ఎక్కువ సమయం గడుపుతూ పరుగులపై తక్కువ దృష్టి పెడుతున్నారని ఆయన గుర్తించారు. ఈ కొత్త పరీక్షకు భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పూర్తి మద్దతు తెలిపారు. ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నారు.ఈ మూడు పరుగులను (40 + 80 + 120 = 240 మీటర్లు) ఒకసారి పూర్తి చేస్తే, అది ఒక 'సెట్' అవుతుంది. ఆటగాళ్లు ఎటువంటి విరామం లేకుండా వరుసగా 5 సెట్లు పూర్తి చేయాలి. అంటే, మొత్తం మీద సుమారు 1200 మీటర్ల (1.2 కి.మీ.) దూరాన్ని పరుగెత్తాలి.రీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి లక్ష్యం: ఈ 1200 మీటర్ల దూరాన్ని ఆటగాళ్లు 6 నిమిషాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎంత తక్కువ సమయంలో పూర్తి చేస్తే, అంత ఫిట్‌గా ఉన్నట్లుగా భావిస్తారు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో బీసీసీఐ కాంట్రాక్ట్‌లో ఉన్న కొంతమంది ఆటగాళ్లు ఇప్పటికే ఈ పరీక్షలో పాల్గొన్నారు.ఎవరికి ఉపయోగం?: బౌలర్లకు ఎక్కువ పరుగు సామర్థ్యం అవసరం కాబట్టి, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల కోసం ఈ టెస్ట్‌పై దృష్టి పెడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ టెస్ట్ ద్వారా జిమ్ వర్క్‌కు బదులుగా ఎక్కువ దూరం పరుగెత్తే సామర్థ్యాన్ని మెరుగుపరచాలని భావిస్తున్నారు.యో-యో టెస్ట్ ఒక బ్యాక్ అండ్ ఫోర్త్ (ముందుకు వెనుకకు) పరుగు. ఈ టెస్ట్‌లో ఆటగాళ్లు 20 మీటర్ల దూరంలో ఉన్న రెండు కోన్‌ల మధ్య వేగాన్ని పెంచుతూ పరుగెత్తాలి. ప్రతి 40 మీటర్ల తర్వాత 10 సెకన్ల విశ్రాంతి ఉంటుంది. భారత జట్టుకు యో-యో టెస్ట్‌లో కనీస స్కోర్ 17.1గా నిర్ణయించారు. 2-కిలోమీటర్ల టైమ్ ట్రయల్ కూడా ఉంది. ఇందులో ఫాస్ట్ బౌలర్లకు 8 నిమిషాల 15 సెకన్లు, బ్యాట్స్‌మెన్, వికెట్ కీపర్లకు 8 నిమిషాల 30 సెకన్ల సమయం ఇస్తారు.గంభీర్-అడ్రియన్ లే రూక్స్ భాగస్వామ్యంతో తీసుకున్న ఈ కొత్త చర్య, భారత ఆటగాళ్లు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల ఫిట్‌నెస్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ఒక కీలక అడుగుగా పరిగణించబడుతోంది. ఇకపై కేవలం జిమ్‌పై ఆధారపడకుండా, మైదానంలో చెమట చిందించి పరుగెత్తితేనే భారత జట్టులో స్థానం లభిస్తుందన్న పరిస్థితి ఏర్పడింది.



## గేమింగ్ బిల్లుతో భారీ నష్టం: క్రికెట్, కబడ్డీ, హాకీ లీగ్‌లు ఆగిపోతాయా?

నగదుతో కూడిన ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించేందుకు ఉద్దేశించి "ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు 2025" కు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాల నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.ఈ బిల్లు పోకర్, రమ్మీ, ఆన్‌లైన్ లాటరీలు, బెట్టింగ్, గ్యాంబ్లింగ్ (సట్టా, జువా) వంటి అన్ని రకాల రియల్-మనీ గేమ్స్‌ను నిషేధిస్తుంది. నిబంధనలను ఉల్లంఘించి నగదుతో కూడిన ఆన్‌లైన్ గేమ్స్ నిర్వహించేవారికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. ఈ నేరాన్ని మళ్లీమళ్లీ చేసేవారికి ఐదేళ్ల జైలుశిక్ష, రూ.2 కోట్లు జరిమానా విధించవచ్చు.ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనల్లో పాల్గొన్నవారికి రెండేళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా ఉంటుంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని ఈ బిల్లులో నేరస్థులుగా కాకుండా బాధితులుగా పేర్కొన్నారు.ఈ బిల్లుపై గేమింగ్ పరిశ్రమ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. నిషేధం కాకుండా, కేవలం నియంత్రణ విధించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ఈ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అయితే ఆన్‌లైన్ మనీ గేమింగ్ వల్ల కుటుంబాలు నాశనమవుతున్నాయని స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యానించారు.ఈ బిల్లు చట్టంగా మారితే, డ్రీమ్ 11, గేమ్స్ 24/7 వంటి సంస్థలకు, వాటికి ప్రచారం చేస్తున్న క్రికెటర్లు, సినీ నటులకు కూడా ఇది వర్తిస్తుంది.ప్రస్తుతం ఈ బిల్లు తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. నైపుణ్యం ఆధారిత గేమ్‌లతో సహా, అన్ని రియల్-మనీ గేమ్స్‌ను నిషేధించే ఈ బిల్లు, ఈ రంగానికి పెను నష్టం కలిగిస్తుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా 20,000 పైగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, దాదాపు 300 కంపెనీలు మూతపడొచ్చని వారు హెచ్చరిస్తున్నారు. ఈ నిషేధం కేవలం గేమింగ్ పరిశ్రమకే పరిమితం కాకుండా దేశీయ క్రీడా రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ బిల్లు కారణంగా దేశీయ స్థాయిలో జరిగే ఫ్రాంచెజ్ స్పోర్ట్స్ లీగ్‌లలో 50 శాతం వరకు మూతపడే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి.ప్రస్తుతం ఆన్‌లైన్ గేమింగ్ సంస్థలు లీగ్‌లకు, జట్లకు ప్రధాన స్పాన్సర్లుగా ఉన్నాయి. ఈ నిషేధం వల్ల జట్లకు, లీగ్‌లకు వచ్చే స్పాన్సర్‌షిప్ ఆదాయం 30 నుంచి 40 శాతం వరకు పడిపోవచ్చని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా క్రికెటేతర క్రీడలు, గ్రాస్ రూట్ స్థాయి క్రీడలు భారీగా నష్టపోతాయి. ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థల ప్రకటనలు లేకపోతే ఈ క్రీడలు మనుగడ సాగించడం కష్టం కావచ్చని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం కూడా తగ్గుతుందని అంటున్నారు.



## ముంబయి జట్టుకు షాక్..

### కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!



సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో మంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు.ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

## బీసీసీఐ కీలక నిర్ణయం..!

### చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు..!




భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించినట్లు సమాచారం. ఆయన పదవీకాలాన్ని 2026 జూన్ వరకు పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. అయితే, అగార్కర్ నేతృత్వంలో భారత్ జట్టు వరుసగా 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్‌ను సాధించింది. దాంతో సెలక్షన్ కమిటీపై బీసీసీఐ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. 'అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, జట్టులో విజయవంతమైన మార్పులు తీసుకురావడంలో సఫలమైంది. అగార్కర్ తన పదవీకాలంలో భారత జట్టును ఒక్కటి కాదు.. రెండు ప్రతిష్మాత్మక టైటిళ్లను గెలిపించడమే కాకుండా, టెస్టులు, టీ20 జట్లలో మార్పులను ప్రవేశపెట్టాడు' అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. దాంతో ఈ నిర్ణయం, అగార్కర్ తన కాంట్రాక్ట్ పొడిగింపును కొన్ని నెలల క్రితమే అంగీకరించడంతో మరింత స్పష్టమైంది.ప్రస్తుత సెలక్షన్ ప్యానెల్‌లో ఎస్ఎస్ దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్ శరత్ సభ్యులుగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో కమిటీలో మార్పులను చేసే అవకాశం ఉందని సమాచారం. శరత్ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని.. దాస్, బెనర్జీ స్థానాల విషయంలో సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. సమావేశం తర్వాత బోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ మహిళా, జూనియర్ పురుషుల సెలక్షన్ కమిటీల్లోనూ మార్పులు చేయనున్నట్లు తెలుస్తున్నది. నీతు డేవిడ్, ఆరతి వైద్య, మిథు ముఖర్జీలతో కూడిన మహిళా ప్యానెల్ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం. ఐదేళ్లు గరిష్ట పదవీకాలం. రాబోయే వారాల్లో కొత్త సభ్యుల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నది.ఇదిలా ఉండగా.. ఆటగాళ్ల పనిభారం నిర్వహణ విషయంలో, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో సెలక్షన్ కమిటీ అనుసరిస్తున్న విధానంపై అగార్కర్ మాట్లాడారు. బుమ్రా ఫిట్‌నెస్ గురించి ఆందోళనలను ప్రస్తావిస్తూ.. అధికారిక పనిభారం ప్రణాళిక లేదని, అయితే జట్టు నిర్వహణ, వైద్య సిబ్బంది మధ్య సమన్వయం ఉంది. ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 'సహజంగానే, ఇంగ్లండ్ సిరీస్ తర్వాత కూడా విరామం దొరికింది. జట్టు నిర్వహణ, ఫిజియోలు, సంబంధిత వ్యక్తులు ఎల్లప్పుడూ సంప్రదింపులు జరుపుతున్నారు. ఇది ఇప్పుడే కాదు. గాయానికి ముందు కూడా అతను (బుమ్రా) ఎంత విలువైనవాడో మాకు తెలుసు కాబట్టి అతన్ని జాగ్రత్తగా చూసుకోవడానికి ప్రయత్నించాం' అని అగార్కర్ అన్నారు. అగార్కర్ పదవీకాలం పొడిగించడం భారత క్రికెట్‌కు కీలకం కానున్నది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్, 2027లో వన్డే ప్రపంచకప్‌కు జట్టును సిద్ధం చేయాల్సి రానున్నది.

# ఎక్కువగా ఆవలింతలు వస్తున్నాయా? ఇవి ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సంకేతమో తెలుసా?



ఆవలింతలు మనందరికీ అనుభవమే.మన శరీరంలోని సహజ ప్రక్రియలలో ఒకటి. ఇవి సాధారణంగా నిద్ర వస్తున్నప్పుడు, బోర్ కొట్టినప్పుడు, అలసట వంటివాటికి సంకేతంగా వస్తుంటాయి. ఎదుటివారు ఆవలిస్తుంటే మనకు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది ఒక సహజమైన శారీరక చర్య. కానీ, ఒక్కోసారి ఎక్కువగా ఆవలింతలు రావడం వెనుక కొన్ని కారణాలు ఉంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఆవలింతలు ఎందుకు వస్తాయి? ఆవలింత అనేది ఒక సహజమైన శ్వాసకోశ చర్య. ఇది సాధారణంగా నోరు తెరిచి, లోతుగా గాలి పీల్చుకుని, నెమ్మదిగా వదలడం. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, తరచుగా అధికంగా ఆవలింతలు వస్తుండటం ఆరోగ్య సమస్యల గురించి సంకేతమివ్వవచ్చు. నిద్ర – అలసట: నిద్రలేమి, అలసట లేదా మగతగా ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శరీరం విశ్రాంతి తీసుకోవాలని సంకేతం చేస్తుంది. శరీరానికి తగినంత విశ్రాంతి లేనప్పుడు, మెదడు, శరీరం నెమ్మదిస్తాయి, దీనివల్ల ఆవలింతలు వస్తాయి. బోరు కొట్టడం : బోర్ కొట్టినప్పుడు లేదా నిస్తేజంగా ఉన్నప్పుడు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది మెదడును ఉత్తేజపరచడానికి ఒక మార్గం. ఆవలింతలు మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సహాయపడతాయి, ఇది మనల్ని మరింత అప్రమత్తంగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: కొత్త పరిశోధనల ప్రకారం, ఆవలింతలు మెదడును చల్లబరచడానికి సహాయపడతాయి. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఆవలింతల ద్వారా చల్లని గాలి పీల్చడం వల్ల మెదడు ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేసినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా రావడానికి ఇది ఒక కారణం. రైలు బోగీలో ఒంటరిగా యువతి, కన్నేసిన కామాంధుడు । ఇతరులు ఆవలింతలు వేయడం చూసినప్పుడు మనకు కూడా ఆవలింతలు రావడం సహజం. ఇది సానుభూతి, సామాజిక బంధంతో ముడిపడి ఉంటుంది. ఇతరుల భావోద్వేగాలను గుర్తించడంలో, ప్రతిస్పందించడంలో మనకున్న సహజ సామర్థ్యం వల్ల ఇది జరుగుతుంది. వైద్య పరిస్థితులు: కొన్నిసార్లు, ఎక్కువగా ఆవలింతలు రావడం కొన్ని వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు, ముఖ్యంగా ఇతర లక్షణాలు కూడా ఉంటే. కొన్ని వైద్య పరిస్థితులు ఆవలింతలను పెంచుతాయి: గుండె సమస్యలు: గుండె చుట్టూ రక్తస్రావం లేదా గుండెపోటు వంటి గుండె సమస్యలు ఉన్నప్పుడు, మెదడుకు రక్త ప్రవాహం తగ్గుతుంది. దీనివల్ల ఆవలింతలు వస్తాయి. ఒక్కొసారి మూర్ఛ వచ్చే ముందు లేదా మూర్ఛ సమయంలో కొందరికి ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. మెదడు కణితులు: మెదడులో కణితులు లేదా స్ట్రోక్ కారణంగా మెదడు దెబ్బతిన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. నాడీ సంబంధిత వ్యాధిలో, మెదడు, వెన్నుపాములోని నరాల కవచం దెబ్బతింటుంది. ఇది ఆవలింతలను పెంచుతుంది. వాగస్ నాడి అనేది మెదడు నుండి శరీరంలోని అనేక భాగాలకు వెళ్లే ఒక పెద్ద నాడి. ఈ నాడి ఉద్దీపన చెందినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఇది వికారం, వాంతులు మరియు గొంతు నొప్పి వంటి సమస్యలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. మందులు: కొన్ని యాంటిడిప్రెసెంట్స్, యాంటిహిస్టామైన్స్ మరియు నొప్పి నివారణ మందులు వంటి కొన్ని మందులు దుష్ప్రభావాలుగా ఆవలింతలను పెంచుతాయి. ఎప్పుడు ఆందోళన చెందాలి? సాధారణంగా ఆవలింతలు ప్రమాదకరమైనవి కావు. కానీ, మీరు తరచుగా, ఎక్కువగా ఆవలింతలు వేస్తుంటే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం . విపరీతమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, గుండె దడ, తల తిరగడం, బలహీనత, శరీర భాగాలలో తిమ్మిర్లు ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# మూడు రోజులు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?



స్మార్ట్‌ఫోన్‌లు ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగమయ్యాయి. వాటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అయితే కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కనెక్ట్ చేయడానికి సహాయపడతాయి.ఫోన్ కాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, సోషల్ మీడియా ద్వారా సులభంగా ఇతరులతో సంభాషించవచ్చు. అయితే స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వ్యసనంగా మారవచ్చు. వరుసగా మూడు రోజుల పాటు దూరంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత నిరంతర నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌ల నుండి విముక్తి లభిస్తుంది.ఒత్తిడి, ఆందోళన స్థాయిలు తగ్గుతాయి.మనస్సు ప్రశాంతంగా, ఏకాగ్రత పెరుగుతుంది. మెరుగైన నిద్ర స్క్రీన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల నిద్ర హార్మోన్ల ఉత్పత్తి మెరుగుపడుతుంది.గాఢమైన, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. కంటి ఆరోగ్యం దీర్ఘకాలం స్క్రీన్ చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల కళ్ళకు విశ్రాంతి లభిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యం తక్కువ కదలిక, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల శారీరక శ్రమ పెరుగుతుంది.శరీరం చురుకుగా ఉంటుంది. !" సామాజిక సంబంధాలు ఫోన్ లేకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు.వ్యక్తిగత సంబంధాలు బలపడతాయి.సంతోషంగా ఉంటారు. ఉత్పాదకత పెరుగుదల ఏకాగ్రత మెరుగుపడటం వలన పనిలో ఉత్పాదకత పెరుగుతుంది.సృజనాత్మకత పెరుగుతుంది.మానసిక ఆరోగ్యంమానసిక స్థితి మెరుగుపడుతుంది.నిరాశ, కుంగుబాటు వంటివి తగ్గుతాయి.

# ఇలా చేస్తే చాలు ..గర్భం వద్దన్నా వచ్చేస్తోంది..!

ఈ రోజుల్లో పది మంది పెళ్లయిన జంటల్లో ఇద్దరు, ముగ్గురిలో సంతానం గురించి బాధపడుతున్న వారే దర్శనం ఇస్తున్నారు. సంతానం కోసం డాక్టర్ల చుట్టూ తిరుగుతూ.. డబ్బుతో పాటు, తమ విలువైన సమయాన్ని కూడా వృథా చేసుకుంటున్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఈ సంతనోత్పత్తి సమస్యకు చెక్ పెట్టవచ్చు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకుంటే ఈజీగానే గర్భం దాల్చే అవకాశాలు లేకపోలేదు. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారం మీ సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలకు మీ ఆహారంలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మీకు గర్భం దాల్చడానికి మరింత అవకాశం ఉంటుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలలో ఇవి ఉన్నాయి: ఆకుకూరలు: ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి అండోత్సర్గం మరియు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆకుకూరలలో పాలకూర, బ్రకోలి, కాలే, మెంతులు మీ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తాయి. పుచ్చకాయలు మీ మూడ్‌ను పెంపొందిస్తాయి. పండ్లు: పండ్లు ఫోలిక్ యాసిడ్, విటమిన్ అ మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి గర్భస్రావం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పండ్లలో నారింజ, యాపిల్, బెర్రీలు మరియు దానిమ్మపండు ఉన్నాయి. తృణధాన్యాలు: తృణధాన్యాలు ఫైబర్, మినరల్స్ మరియు విటమిన్లకు మంచి మూలాలు, ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. తృణధాన్యాలలో బ్రౌన్ రైస్, క్వినోవా, బార్లీ మరియు గోధుమ ఉన్నాయి. ప్రోటీన్: ప్రోటీన్ అండాలు, మాంసం, చేపలు, పప్పులు మరియు గుడ్లు వంటి ఆహారాల నుండి లభిస్తుంది. ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చేపలు, బీన్స్, గింజలు మరియు నట్స్ వంటి ఆహారాల నుండి లభిస్తాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చడం ద్వారా మీ సంతానోత్పత్తిని మెరుగుపరచడానికి మీరు చర్య తీసుకోవచ్చు. అదనంగా, ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం మరియు పొగతాగడం వంటి అలవాట్లను నివారించడం ద్వారా మీరు మీ సంతానోత్పత్తిని మెరుగుపరచవచ్చు.




# ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి, ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్‌లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్‌లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హ్వాక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది. యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి. పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్ఫీస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.






# సినిమా రైట్స్ దోపిడీ.. నిర్మాతల ఆవేదన??

## “ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు” సినిమాపై2 కోట్ల పెట్టుబడి విశ్వాస ఘాతుకం చేసిన రామకృష్ణ తోటపై కేసులు: నిర్మాతలు న్యాయం జరిగే వరకు పోరాడుతాం: నిర్మాతలు



హైదరాబాద్: “ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు” సినిమా నిర్మాణంలో నిర్మాతలు కే. మురళి (శరత్ వర్మ), బి. ఆనందబాబు తమపై పెద్ద మోసం జరిగిందని మీడియా ముందుకు వచ్చారు. “సినిమా కోసం మేము రూ.2 కోట్లు పెట్టుబడిగా పెట్టాం. మొత్తం ఖర్చు మేమే భరించాం. తిరిగి ఇవ్వలేకపోవడంతో సంబంధిత వ్యక్తి 2024 సెప్టెంబర్ 12న మా పేర్లపైకి సినిమా రైట్స్, కాపీరైట్స్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీస్ అన్నీ ఇష్టపూర్వకంగా ఇచ్చాడు. ప్రస్తుతం సినిమా రిలీజ్ పనులు కొనసాగుతున్నాయి.కానీ సహకరించాల్సిన రామకృష్ణ తోట మాపై విశ్వాస ఘాతుకం చేశాడు. సినిమా తనదేనని ప్రకటించి, అనుమతి లేకుండా టైటిల్, పోస్టర్లను పత్రికల్లో ప్రచురించాడు. ఇది మా హక్కులపై దాడి, మోసం. ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా ప్రతిష్ట కూడా దెబ్బతిన్నది” అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. “రామకృష్ణ తోటపై ఎఖఅ 406, 420 (మోసం, విశ్వాస ఘాతుకం) సెక్షన్ల కింద, అలాగే కాపీరైట్ చట్టం 1957 ప్రకారం కేసులు నమోదు చేస్తాం. న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గం” అన్నారు.”సినిమా రంగంలో పెట్టుబడి పెట్టేవారి హక్కులు రక్షించకపోతే ఈ రంగం నాశనం అవుతుంది.

# మొన్న మెగా157, ఇప్పుడు ఫౌజి.. దేన్నీ వదలడం లేదుగా!



టెక్నాలజీ విపరతంగా పెరిగిపోవడంతో సినిమా మేకర్స్ కు లీకుల బెడద బాగా ఎక్కువైపోయింది. షూటింగ్ స్పాట్ నుంచి ఎవరొకరు తమ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయడం, క్రేజ్ ఎక్కువున్న సినిమాలవడంతో ఆ ఫోటోలు వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అవడం బాగా ఎక్కువగా జరుగుతోంది. మేకర్స్ ఈ లీకుల విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా వాటిని మాత్రం అరికట్టలేకపోతున్నారు. ఈ లీకుల వల్ల సినిమాపై ఉన్న ఆసక్తి తగ్గిపోతుందని మేకర్స్ కంగారు పడతున్నారు. ఒకప్పటితో పోలిస్తే నిర్మాణ సంస్థలు కూడా బాగా అప్డేట్ అయ్యాయి. అందుకే ఆడియన్స్ ఇంట్రెస్ట్ ను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తమ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ను అందిస్తున్నాయి. అయినప్పటికీ ఈ లీకుల బెడద మాత్రం తగ్గడం లేదు. మెగా157 నుంచి ఓ వీడియో లీక్ మొన్నటికి మొన్న అనిల్ రావిపూడి, మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన ఓ వీడియో లీకై సోషల్ మీడియాలో వైరల్ అవగా, ఆ ఇష్యూపై మేకర్స్ స్పందిస్తూ ఇలాంటి లీకులకు పాల్పడినా, వాటిని షేర్ చేసినా కాపీ రైట్స్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ఇప్పుడలాంటి సమస్యే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాకొచ్చింది. ఫౌజి నుంచి ఫోటో లీక్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫౌజి సినిమా సెట్స్ నుంచి ఓ ఫోటో లీకవగా, ఆ ఫోటోలో ప్రభాస్ వింటేజ్ లుక్ లో కనిపించారు. దీంతో క్షణాల్లో ఆ ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఈ విషయంపై నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ లీకైన ఫోటో షేర్ చేస్తున్న వారికి, లీకులు చేసే వారికి సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఆడియన్స్ కు అద్భుతమైన ఎక్స్‌పీరియెన్స్ ను ఇవ్వడానికి మేం శాయశక్తులా ప్రయత్నిస్తున్నామని, సెట్స్ నుంచి ఇలాంటి లీకులు టీమ్ యొక్క ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని, లీక్ ఫోటోలు షేర్ చేసిన సోషల్ మీడియా అకౌంట్లను తొలగించడమే కాకుండా సైబర్ నేరం కింద పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదేమైనా చిత్ర మేకర్స్ ఎంత జాగ్రత్త పడినా ఈ లీకులు మాత్రం ఆగకుండా వారిని తెగ ఇబ్బంది పెట్టేస్తున్నాయి. ఇక ఫౌజి సినిమా విషయానికొస్తే పీరియాడికల్ వార్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ బిటీష్ ఆర్మీ సైనికుడిగా కనిపిస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్ కు జోడీగా ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్నారు.

# నిశ్శబ్దంగా ఓటీటీలోకి వచ్చేసిన హరిహర వీరమల్లు.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ కి డీసీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మరింత బిజీగా మారిపోయారు. కానీ అభిమానులను అలరించడానికి ముందే ఒప్పుకున్న మూడు సినిమాలను వేగంగా పూర్తి చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే జ్యోతి కృష్ణ దర్శకత్వంలో ‘హరిహర వీరమల్లు’ సినిమాను జూలై 24న విడుదల చేశారు. కానీ ఇప్పటివరకు ఈ సినిమా ఎంత కలెక్షన్స్ వసూలు చేసింది అనే విషయంపై అధికారిక పోస్టర్ మాత్రం మేకర్స్ రివీల్ చేయలేదు. శ్రీ మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏ.ఎం.రత్నం భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించగా సత్యరాజ్ , బాబి డియోల్ తో పాటు మరికొంతమంది కీలక పాత్రలు పోషించారు. 4వారాలకే ఓటీటీలోకి వచ్చేసిన హరిహర వీరమల్లు.. సాధారణంగా థియేటర్లలోకి వచ్చిన ప్రతి సినిమా.. విడుదల తర్వాత ఫలితాన్ని బట్టి.. థియేటర్లలో విడుదలైన 6 వారాలు లేదా 8 వారాల తర్వాత ఓటీటీలోకి వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హరిహర వీరమల్లు కూడా సైలెంట్ గా ఓటీటీలోకి వచ్చేసి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా థియేటర్లలో విడుదలైన 4 వారాలకే ఓటీటీలోకి రావడంతో ఓటీటీ ప్రియులు మాత్రం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇది ఏ ఓటీటీ ప్లాట్ఫారం వేదికగా అందుబాటులోకి వచ్చింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.. - ఈ వారం ఓటీటీ రిలీజులివే.. అమెజాన్ ప్రైమ్



వేదికగా అందుబాటులోకి.. ఆగస్టు 20వ తేదీ నుండి ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ‘హరిహర వీరమల్లు: పార్ట్1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’ స్ట్రీమింగ్ కి వచ్చేసింది. తెలుగు, తమిళ్, మలయాళం, హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చేసింది..ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా దాదాపు 15 నిమిషాల తక్కువ నిడివితో ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం 2గంటల 33నిమిషాల నిడివితో మాత్రమే స్ట్రీమింగ్ అవుతోంది. మొదటి రోజు థియేటర్లలో సినిమా చూసిన వారు ఇప్పుడు ఓటీటీలో సినిమా చూస్తే మాత్రం తేడాలను ఈజీగా కనిపెట్టవచ్చు అని సమాచారం. ముఖ్యంగా ఈ సినిమా ఓటీటీ వెర్షన్లో చాలా మార్పులు జరిగాయని, హార్స్ రైడింగ్ సీన్స్, పవన్ కళ్యాణ్ విల్లు పట్టిన సన్నివేశాలతో పాటు ఇంటర్వెల్ తర్వాత వచ్చే వీఎఫ్ఎక్స్ పై కూడా విమర్శలు రావడంతో వాటిని ఇంకాస్త మెరుగుపరచినట్లు సమాచారం. మరి ఓటీటీలో ఈ సినిమా ప్రేక్షకులను ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.







# దసరాకి పోస్టర్ ప్లానింగ్..?

29 సినిమా మొదలై ఎనిమిది నెలలు అవుతున్నా కూడా ఈ సినిమాకు సంబంధించిన ఒక్క అప్డేట్ కూడా ఇవ్వలేదు. సినిమా మొదలైందన్న విషయం తెలిసినా సరే రాజమౌళి అనుకున్నప్పుడు మాత్రమే సినిమా అప్డేట్స్ వస్తాయి కాబట్టి సూపర్ స్టార్ ఫ్యాన్స్ కూడా సైలెంట్ అయ్యారు. ముఖ్యంగా మహేష్ బర్త్ డే రోజు కూడా ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. ఐతే ఫ్యాన్స్ బాధను అర్థం చేసుకున్న జక్కన్న నవంబర్ లో ూాఓః 29 సినిమా అప్డేట్ వస్తుందని చెప్పారు. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ కి నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ పక్కా అని హామీ ఇచ్చాడు.నవంబర్ దాకా వెయిటింగ్..ఐతే నవంబర్ దాకా ఫ్యాన్స్ ని వెయిట్ చేయించాలని రాజమౌళి అనుకున్నా కూడా దసరాకి ఒక పోస్టర్ అయినా వదలాలనే ప్లాన్ లో ఉన్నారట. ఎందుకంటే సినిమా స్టార్ట్ అయ్యాక కూడా ఇంకా పోస్టర్ కూడా వదలకపోతే ఫ్యాన్స్ డిజప్పాయింట్ అయ్యే ఛాన్స్ ఉంది. రాజమౌళి సినిమా విషయంలో అప్డేట్స్, ప్రమోషన్స్ అన్నీ కూడా ఆయన ప్లానింగ్ ప్రకారమే ఉంటాయి. ఏదో ఒక పోస్టర్ వదులుదాం అనే ఆలోచన ఆయనకు ఉండదు.అందుకే రాజమౌళి మహేష్ సినిమా విషయంలో పర్ఫెక్ట్ ప్లానింగ్ తోనే అప్డేట్ ఇవ్వాలని చూస్తున్నాడు. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా నవంబర్ లోనే టీజర్ ఇవ్వాలని అనుకున్నారు. కానీ ఇప్పుడు ప్లాన్ మార్చి దసరా పండగకి ఒక పోస్టర్ ని వదలాలని అనుకుంటున్నారట. దీనికి సంబందిచిన న్యూస్ ఫిల్మ్ నగర్ సర్కిల్ లో డిస్కషన్ జరుగుతుంది. రాజమౌళి మహేష్ కాంబోలో గ్లోబల్ ట్రొట్టెన్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా వస్తుంది.ూాఓః29 స్పెషల్ ట్రీట్..సినిమాలో మహేష్ కు జతగా ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది. మలయాళ స్టార్ పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఈ సినిమాలో భాగం అవుతున్నాడు. అకాడమి విన్నర్ ఎం.ఎం కీరవాణి ఈ సినిమాకు అదిరిపోయే మ్యూజిక్ ఇస్తున్నారట. తప్పకుండా ఫ్యాన్స్ తో పాటు సినీ లవర్స్ కి ఈ సినిమా ఒక స్పెషల్ ట్రీట్ ఇస్తుందని చెబుతున్నారు. 2027 లో ఈ సినిమాను రిలీజ్ చేయాలని చూస్తున్నారట మేకర్స్. శ్రీ దుర్గ ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ ూాఓః29 సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది.

ఆర్ఆర్ఆర్ తో కేవలం ఒక సాంగ్ కి మాత్రమే ఆస్కార్ వచ్చింది. ఐతే మహేష్ సినిమాతో సినిమాతో పాటుగా బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ ఇలా అన్ని విభాగాల్లో ఆస్కార్ టార్గెట్ పెట్టాడు రాజమౌళి. మరి రాజమౌళి అనుకున్నట్టుగా అది సాధ్యమవుతుందా లేదా అన్నది చూడాలి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**